**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ ఆదివారం 1 జూన్ 2025 పేజీలు : 6 వెల : 2.00


## గోశాలల ఏర్పాటుపై ఉన్నతాధికారులతో

# సీఎం రేవంత్ సమీక్ష సమావేశం




తెలంగాణా రాష్ట్రంలో గోశాలల ఏర్పాటు, నిర్వహణ, సంరక్షణ, అభివృద్ధి వంటి అంశాలపై శనివారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణ కోసం పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలు రూపొందించాలని ఆదేశించారు. గోసంరక్షణ, వాటి నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు జరగాలని చెప్పారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు చేయాలని సూచించారు. గోశాలల ఏర్పాటు కోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలని, కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బంధించినట్టుగా ఇరుకు స్థలాల్లో కాకుండా మేతకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా గోశాలలు ఉండాలన్నారు. గోశాలల నిర్వహణ, సంరక్షణ విషయంలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను సీఎం పరిశీలించి పలు మార్పులు సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్‌ను ఖరారు చేయాలని ఆదేశించారు.

## నకిలీ విత్తన తయారీ కేంద్రంపై టాస్క్‌ఫోర్స్ దాడులు



ఖమ్మం మూడు వేర్వేరు కేసుల్లో రూ.14 లక్షల విలువ చేసే 560 కేజీల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకొని, 11 మంది నిందితులను అరెస్టు చేసినట్లు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ తెలిపారు. ఖమ్మం జిల్లా ఏన్కూరు పోలీస్‌స్టేషన్ ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీ వివరాలు వెల్లడించారు. ఈ నెల 28న టాస్క్‌ఫోర్స్, పోలీస్, వ్యవసాయాధికారులు ఏన్కూరుకు చెందిన గాజుల నర్సింహారావు అనే వ్యక్తి రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు సమాచారం అందిన వెంటనే తనిఖీలు నిర్వహించి.. అతడి వద్ద నుంచి వివిధ పేర్లతో ఉన్న 450 గ్రాముల బరువున్న పత్తి విత్తన ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ విత్తనాలు ఏపీ రాష్ట్రం మైలవరం నుంచి తీసుకొచ్చి ఇక్కడ విక్రయిస్తున్నట్లు విచారణలో తెలిందన్నారు. దీనిపై ప్రత్యేక బృందం మైలవరం మండలం చంద్రుగూడెం గ్రామంలో విచారణ చేపట్టగా.. శాలివాహన అనే వ్యక్తి ఇంట్లో కుటీర పరిశ్రమగా పెట్టుకుని నకిలీ విత్తనాలు తయారు చేస్తున్నట్లు వెలుగుచూసిందన్నారు. సదరు నిందితుడు కర్ణాటక నుంచి విత్తనాలు, 555 నెంబర్ పేరుతో కవర్లను తీసుకొచ్చి ఇక్కడ తయారు చేసి ఏజెంట్ల ద్వారా విక్రయిస్తున్నట్లు తేలిందన్నారు. నిందితుడి ఇంటి వద్ద క్వింటా రోజోబెల్ మిశ్రమం కలిపి ప్యాక్ చేయని పత్తి విత్తనాలు, అరుణోదయ లేబుల్‌తో 450 గ్రాముల బరువున్న 272 పత్తి విత్తన ప్యాకెట్లు, సీల్ వేయడానికి వాడే రెండు మిషన్లు, వేయింగ్ మిషన్, ఖాళీ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఈ నెల 27న పోలీసులు, వ్యవసాయాధికారులు ఏన్కూరు మండలం రేపల్లెవాడ శివారులో నకిలీ విత్తనాలు అమ్ముతున్నాడనే సమాచారంతో వెనిగండ్ల శ్రీనివాసరావు అనే వ్యక్తి వ్యవసాయ భూమిలో తనిఖీలు నిర్వహించగా.. 210 ప్యాకెట్లలో ఉన్న ఒక కేజీ నకిలీ విత్తనాలు బయటపడ్డట్లు తెలిపారు. నిందితుడిని విచారించగా.. అతడి అనుచరుడు ఇమ్మినేని కిషోర్ వద్ద 120 కిలోల పత్తి విత్తనాలు లభ్యమైనట్లు తెలిపారు. నిందితులు ఇద్దరూ ఏపీ రాష్ట్రం బాపట్ల నుంచి వారి బంధువు లక్ష్మీనారాయణ ద్వారా నకిలీ విత్తనాలు ఇక్కడికి తీసుకొచ్చి రైతులకు విక్రయిస్తున్నట్లు తేలిందన్నారు. అదేరోజు పక్కా సమాచారంతో ఏన్కూరు పరిధిలోని పోలేటి కోటేశ్వరరావు ఇంటి వద్ద తనిఖీలు చేయగా.. 20 నకిలీ పత్తి విత్తన ప్యాకెట్లు లభించాయని, విచారణలో ఏపీ రాష్ట్రం తెనాలి నుంచి తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు తేలిందన్నారు. పై మూడు కేసులలో నిందితులుగా ఉన్న వెనిగండ్ల శ్రీనివాసరావు, ఉమ్మనేని నరేశ్, అన్నెం లక్ష్మీనారాయణ, గుగులోత్ గోపి, వరదబోయిన రమేశ్, తాంబళ్ల నవీన్, దొంతబోయిన రమేశ్, గాజుల నర్సింహారావు, చర్లపల్లి శాలివాహన, పోలేటి కోటేశ్వరరావు, వెనిగండ్ల రవిలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి మొదటి కేసులో ఒక కేజీ బరువున్న 330 పత్తి విత్తన ప్యాకెట్లు, 2 లీటర్ల రోజోబిన్ కెమికల్, త్రాసు, రెండో కేసులో ఒక క్వింటా లూజు పత్తి విత్తనాలు, 450 గ్రాముల బరువున్న 270 అరుణోదయ, అడ్వాన్స్ 555 పేరుతో ఉన్న పత్తి విత్తన ప్యాకెట్లు, లీటర్ రోజోబిన్ కెమికల్, వేయింగ్ మిషన్, సీల్ వేసే యంత్రం, 400 ఖాళీ ప్యాకెట్లు, మూడో కేసులో 450 గ్రాముల బరువుతో పల్లవి సీడ్స్ పేరుతో ఉన్న 20 ప్యాకెట్ల పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో కల్లూరు ఏసీపీ రఘు, సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తిలింగం, ఎస్సైలు రఫీ, హరిత తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరప్రదేశ్ లో విచారణకు వెళ్లిన అధికారులపైనే ఫైరింగ్

# షూట్ చేసి పడేసిన లేడీ పోలీస్ బాస్




ఉత్తరప్రదేశ్ లో విచారణకు వచ్చిన అధికారులపై కాల్పులకు తెగబడటంతో ఆగ్రహించిన మహిళా పోలీస్ ఏకంగా షూట్ చేసి పడేసింది. లక్నోకు చెందిన కమల్ కిశోర్ అనే కామాంధుడు చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడి మదేగంజ్ ఏరియాలో ఒక చోట దాక్కున్నాడని సమాచారం అందుకున్నారు పోలీసులు. నిందితుడి కోసం వెళ్లిన పోలీసులు అతడు ఫైర్ ఆన్ చేయడంతో షాక్ గురయ్యారు. టీమ్ ను లీడ్ చేస్తున్న మహిళా ఎస్సై ధైర్యంగా ఎదురు నిలిచి నిందితుడుని సర్వీస్ పిస్టల్ తో షూట్ చేసింది. ప్రాణాలకు హాని లేకుండా గాయం అయ్యేలా కాల్చి నిందితుడిని ఆస్పత్రికి తరలించారు. మే 28న జరిగింది ఈ ఘటన. చిన్నారినిపై అఘాయిత్యానికి పాల్పడిన దుర్మార్గుడు ఫైరింగ్ ఆన్ చేయడంతో అక్కడ ఇరు వర్గాలకు ఎన్ కౌంటర్ జరిగింది. తప్పని సరి పరిస్థితుల్లో షూట్ చేయాల్సి వ చ్చిందని ఎస్సై సకినా ఖాన్ తెలిపారు. అయితే ఈ కేసులో బాధితురాలికి కౌన్సెలింగ్ ఇస్తున్నారు ఎస్సై సకినా. కేసు రికార్డులో ఎన్ కౌంటర్ జరిగినట్లు నమోదయినట్లు పోలీసు అధికారులు తెలిపారు. సర్వీస్ పిస్టల్ తో షూట్ చేసిన ఎస్సై సకినా ఖాన్ పేరును రికార్డు చేసినట్లు తెలిపారు. దీనిపై ఉత్తరప్రదేశ్ డీసీపీ స్పందించారు. కమల్ కిశోర్ పై ఇప్పటికే పలు క్రిమినల్ కేసులు ఉన్నాయని పోలీసులపైకి ఫైర్ చేయడంతో షూట్ చేయాల్సి వచ్చినట్లు చెప్పారు. దీనిపై మరింత లోతుగా దర్యాప్తు జరుపుతామని తెలిపారు. ఈ కేసులో ఎస్సై సకినా ఖాన్ పై సోషల్ మీడియాలో ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. తప్పు చేసిందేకాక పోలీసులపైకే ఫైరింగ్ ఆన్ చేస్తే ఊరుకుంటారా మరి. ఒక మహిళా ఎస్సై అయ్యుండి. ధైర్యంగా ఎన్ కౌంటర్ లో నిలబడి నిందితుడిని అదుపులోకి తీసుకోవడంపై ఆమె ధైర్యాన్ని మెచ్చుకుంటున్నారు.


## కూకట్ పల్లిలో నిండు చూలాలు సిబ్బంది

# నిర్లక్ష్యానికి గురై తీవ్ర అవస్థలు




కూకట్ పల్లిలోని అంకుర్ హాస్పిటల్లో డాక్టర్లు, వైద్య సిబ్బంది నిర్లక్ష్యం మరోసారి బయటపడింది. ఈ నెల 24న డెలివరీ కోసం హాస్పిటల్ కు వచ్చిన నిండు గర్భిణి అరగంట వ్యవధిలోనే చనిపోగా, తాజాగా మరో నిండు చూలాలు సిబ్బంది నిర్లక్ష్యానికి గురై తీవ్ర అవస్థలు పడింది. బాధిత మహిళ కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల వివరాల ప్రకారం నిజాంపేటకు చెందిన సంధ్య ఈ నెల 22న అంకుర్ హాస్పిటల్లో డెలివరీ కోసం చేరింది. అదే రోజు ఆమెకు డాక్టర్లు సిజేరియన్ చేస్తే ట్విన్స్?పుట్టారు. ఆ తర్వాత సంధ్యను ఐసీయూకు షిఫ్ట్ చేశారు. శుక్రవారం చలి ఎక్కువగా ఉందని చెప్పడంతో సిబ్బంది ఆమె రెండు కాళ్లకు హీట్ ప్యాడ్స్ కట్టారు. ఆ తర్వాత ఈ విషయం మర్చిపోయారు. అరగంట తర్వాత బాధితురాలికి మత్తు వదిలి తీవ్ర నొప్పితో కేకలు వేయడంతో సిబ్బంది వచ్చి హీట్ ప్యాడ్స్ తొలగించారు. అప్పటికే సంధ్య రెండు కాళ్లకు బొబ్బలు ఏర్పడి, చర్మం ఊడిపోయింది. ప్రస్తుతం ఆమెకు అదే ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## అహల్యా భాయి హెూల్కర్ జయంతి శోభాయాత్ర




**జహీరాబాద్, వే 31 (మన వార్తా):** లోక మాత అహల్యా భాయి 300 వ జయంతి ఉత్సవాన్ని జహీరాబాద్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. అహల్యా జయంతి సందర్భంగా పట్టణం లోని జాతీయ రహదారి పై శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహ రెడ్డి, వంగేటి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జహీరాబాద్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ నౌబాద్ జగన్, పట్టణ అధ్యక్షులు పూల సంతోష్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, మల్లికార్జున్ పాటిల్, సుభాష్ రెడ్డి, భాస్కర్ యాదవ్, విజేందర్ రెడ్డి, సుధీర్ భండారి, శ్రీనివాస్ గుప్తా, కిష్ట రెడ్డి, మఠం విశ్వనాథ్, కిష్టమ్మ, దుర్గయ్య, రమేష్ రెడ్డి, మల్లేష్, వైజ్యనాథ్, బంటు విశ్వనాథ్, బొగ్గుల సంతోష్, అప్పం శ్రవణ్, సురేష్ పూరి, అర్చన శారదా, శోభారాణి, మంజుల కౌలాస్, ఉమారాణి, ప్రీతి ఊజా తదితరులు శోభయాత్రలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన గిరిధర్ రెడ్డి



**జహీరాబాద్, మే 31 (మన వార్తా):** జహీరాబాద్ నియోజకవర్గ కోహీర్ మండలం పిచేర్యాగడి, జహీరాబాద్ మండలం అనేగుంట, మొగడం పల్లీ మండలం మన్నాపూర్ గ్రామాల్లో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందించి ఇళ్ళ నిర్మాణానికి ముగ్గులు పోసి, భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ మేరకు వివిధ సంక్షేమ పథకాలను దశలవారీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్టు చెప్పారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతి లేకుండా పారదర్శక పాలన కొనసాగిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ, ఆయా మండలాల ఎంపిడివోలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రభుత్వ అధికారులు, లబ్దిదారులకు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వోకు బీజేపీ నాయకుల అభినందనలు




**మల్యాల, మే 31(మన వార్త ప్రతినిధి)** మల్యాల మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ కే. వసంతను మండల బిజెపి శ్రేణులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆమెకు పూల మొుక్కను బహూకరించి, అభినందనలు తెలియజేశారు. కలిసిన వారిలో మల్యాల మండల బీజేపీ అధ్యక్షుడు గాజుల మల్లేశం, బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, మాజీ ఎంపీటీసీ సంఘని రవి, నులుగొండ సురేష్, పిల్లి రాజశేఖర్, గౌతమ్, నీలం రవి, పంబాల గంగాధర్, మిరుదొడ్డి హరీష్, పోరెడ్డి రంజిత్, కార్యకర్తలు ఉన్నారు.

## కోడెల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి, కలెక్టర్ సందీప్ కుమార్



**వేములవాడ , మే 31 (మన వార్త ప్రతినిధి నందు రావు)** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలలోని కోడెల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను,కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోవులకు అందిస్తున్న మేత, ఇతర పదార్థాల నాణ్యత , పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడాతు అకాల వర్షాలు, అనారోగ్య కారణాలతో 8 కోడెలు మృతి చెందాయని తెలిపారు. మిగతా ఏ కోడెలు మృతి చెందలేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో అనవసరపు అసత్య ప్రచారాలు చేయవద్దని సూచించారు. పశు వైద్యాధికారులు అంజిరెడ్డి, రాహుల్, అభిలాష్, సాహితి, దీప్తి ఆద్వర్యంలో కోడెలకు నిరంతరం వైద్యం అందిస్తున్నామని తెలిపారు. కోడెల సంరక్షణను మరింత బాధ్యతగా చూసుకోవాలని సూచించారు. నిత్యం వాటికి అందించే దాణా, మేత విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. నిత్యం పచ్చి గడ్డి పెట్టాలని, గోశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. త్వరలో కోడెల పంపిణీకి తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

## స్వర్ణామృత ప్రాశన ఔషధ పంపిణీకి విశేష స్పందన

**జమ్మికుంట, మే 31( మన వార్త ప్రతినిధి):**
స్వర్ణామృత ప్రాశన ఔషధ పంపిణీకి విశేష స్పందన లభించింది. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి మంగళ శాసనాలతో సమాజసేవలో భాగంగా వికాస తరంగిణి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వర్ణామృత ప్రాశన కార్యక్రమం నిర్వహించి, మొదటి విడత ఔషధం 6 నెలల నుండి 16 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న 260 పిల్లలకు ఉచితంగా పంపిణీ చేశారు. ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున ఉదయం 7-00 గంటలకు నుండి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వర్ణామృత ప్రాశన ఔషదాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఔషధం ద్వారా పిల్లలకు రోగనిరోధక శక్తిని, జీర్ణక్రియను, మేధస్సును, జ్ఞాపక శక్తిని, మాటలు సరిగా రావడానికి తోడ్పడుతుందని చెప్పారు. కోపాన్ని తగ్గిస్తుంది, కావున జమ్మికుంట చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ఉన్న చిన్న పిల్లల తల్లితండ్రులకు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని జమ్మికుంట వికాస తరంగిణి శాఖ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి జిల్లా అధ్యక్షులు గౌతంరావు, ఆలయ చైర్మన్ ముక్క జితేందర్ గుప్తా,డింగరి హరికృష్ణమాచార్యులు, పుల్లూరి ప్రభాకరరావు, బచ్చు వీరలింగం, ముక్క శివకుమార్, రిటైర్డ్ సి. హెచ్.ఓ. రెడ్డి శంకర్ రెడ్డి, డాక్టర్ సురేష్ బాబు, అంతం రాజిరెడ్డి, పుల్లూరు శ్రీనివాస్, వెంకన్న, రవీందర్, ముస్కే వీరరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వానాకాలం పంటల దిగుబడిపై అవగాహన కల్పించిన శాస్త్రవేత్తలు



**నార్సింగి మే 31(మన వార్త ప్రతినిధి నరేందర్)**
కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వానా కాలం పంట పై అవగాహన కార్యక్రమం వికసిత కృషి సంకల్ప అభియాన్ 15 రోజుల పాటు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మెదక్ జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం, తునికి ఆధ్వర్యంలో శనివారం మండలం లోని నర్సంపల్లి, భీంరావ్ పల్లి గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రామానాయుడు, డాక్టర్ భార్గవి గుగులోతు, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ (హైదరాబాద్), శాస్త్రవేత్త డాక్టర్ కె బసవ రాజ్, నేషనల్ బ్యూరో ఆఫ్ ప్లాంట్ జెనెటిక్ రిసోర్సెస్ (హైదరాబాద్) శాస్త్రవేత్త డాక్టర్ ప్రనూష , మండల ఇన్చార్జి వ్యవసాయ అధికారి హరి ప్రసాద్, మండల వ్యవసాయ విస్తరణ అధికారి విజృంభణ లు గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించారు. వానా కాలం పంట పై అవగాహన కల్పిస్తూ వరి పంటలో అధిక దిగుబడినిచ్చే సన్న రకాలైన కేఎన్ఎం 1638, ఆర్ఎన్ఆర్ 15048, బిపిటి 5904, దొడ్డు రకాలైన జేజీఎల్ 24423, ఆర్ఎన్అర్ 28361, కేఎన్ఎం 118 రకాల గురించి వివరించారు. పంట పద్ధతుల గురించి తెలుపుతూ నారు వేసే ముందు విత్తన శుద్ధి కార్బెండిజం 3గ్రా ఒక కేజీ విత్తనం చొప్పున చేసుకోవాలని, రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి జీవన ఎరువులు, సేంద్రియ ఎరువులు ఎక్కువ వాడాలన్నారు. రసాయనిక ఎరువులు ఎకరానికి 48 కిలోల నత్రజని, 20 కిలోల భాస్వరం, 16 కిలోల పొటాషియం మాత్రమే వాడాలని, అంతే కాకుండా వరి నాటే ముందు వేర్లను జీవన ఎరువుల మిశ్రమంలో 15 నుంచి 20 నిమిషాల పాటు ఉంచి ఆ తర్వాత నాటు వేసుకోవాలని సూచించారు. ఇలా వేసుకోవడం వల్ల బాక్టీరియాలు భూమిలో ఉన్న పోషకాలను కరిగించి వేర్లు తీసుకునే రూపంలోకి మారుస్తాయని అన్నారు. కాండం తొలుచు పురుగు, మోగి పురుగు నివారణకు నాటు వేసిన 18 నుంచి 25 రోజుల తర్వాత కార్బోఫురాన్ 3 గ్రా గుళికలు నాలుగు కిలోలు, పొట్ట దశలో క్లోరంత్రనిలిప్రోల్ ఎకరానికి 60 మిలీ, వేపనూనె 10000 పీపీఎం ఒక మిలీ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని అన్నారు. కూరగాయ పంటలలో కాయ తొలుచు పురుగు, పండు ఈగ నివారణకు, లింగాకర్షన కు బుట్టలను వాడాలని, సమగ్ర పద్ధతిలో పురుగు తెగుళ్ల యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు. ప్రతి రైతు తన ఇంటికి సరిపడా అన్ని రకాల కూరగాయలు, ధాన్యం ఇతర పంటలు సేంద్రియ పద్ధతిలోనే పండించు కోవాలని, రైతులకు అవగాహన కల్పించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి




**హనుమకొండ వే31(మనవార్త ప్రతినిధి ):** జిల్లాలో లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతంగా చేపట్టే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్లు, లబ్ధిదారుల ఎంపిక,పొజిషన్ సర్టిఫికెట్లు,రెవెన్యూ సదస్సులు, రాజీవ్ యువ వికాసం, టూబీహెచ్కె ఇళ్ళు,తదితర అంశాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు,తహసీల్దార్లు, ఎంపీడీవోలు,ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం పథకంపై ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు,ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి గృహ నిర్మాణ శాఖ డిఈ సిద్ధార్థ నాయక్, ఆయా మండలాలలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతికి సంబంధించిన వివరాలను ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంలో మొదటి దశలో రూ. 50 వేలు,రూ. లక్ష లోపు రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికను జూన్ 9 నాటికి పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మండల స్థాయిలో పూర్తి చేసిన తర్వాత ఆ జాబితాను సబ్సిడీ రుణాల మంజూరు నిమిత్తం జిల్లా ఇన్చార్జి మంత్రి కి సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి పైలెట్ గ్రామాలలో ప్రారంభమైన ఇండ్ల నిర్మాణాల పనులను వేగంగా పూర్తయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపికను అధికారులు పూర్తి చేయాలన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి నియోజకవర్గానికి సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ప్రొసీడింగ్ పత్రాలు ఎమ్మెల్యేల చేతుల మీదుగా అందజేస్తారని,లబ్ధిదారులు వెంటనే ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జూన్ 6 నాటికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావాలన్నారు. జూన్ 9 నాటికి 100% నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ఎంపీడీవోలు ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అదనంగా బఫర్ లిస్టు సిద్ధం చేయాలన్నారు. జూన్ 6తేదీ నాటికి పైలట్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలకు ముగ్గులు పోసి ప్రారంభించకపోతే తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులు ఏఈలు సమన్వయంతో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జూన్ చివరి నాటికి ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లాలో పైలట్ మండలంగా ఎంపికైన నడికూడ మండలంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ,నడికూడ తహసీల్దార్ రవీందర్ రెడ్డి ని ఆదేశించారు. దరఖాస్తుల విచారణ ప్రక్రియ ను ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. జూన్ మూడో తేదీ నుండి ప్రారంభం కానున్న రెవెన్యూ సదస్సులలో వచ్చే దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నియోజకవర్గాల్లోనూ నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే,జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్లు వై వి గణేష్,మేన శ్రీను,పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ,జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఇతర జిల్లా అధికారులతో పాటు తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, ఏపీఎంలు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మెడలు వంచుదాం



**-ఉద్యమాలతో కార్మికుల హక్కులు సాధించుకుందాం..**

**-బీ ఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్..**

**హనుమకొండ వే31(మనవార్త ప్రతినిధి ):** కార్మికుల సంక్షేమాన్ని కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని మండి పడ్డారు. దేశంలోనూ రాష్ట్రంలోనూ కార్మికుల హక్కుల సాధన కోసం ప్రభుత్వాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్మించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. కార్మిక మాసోత్సవాల్లో భాగంగా బాలసముద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్మృతివనం ఏకశిలా పార్కు వద్ద వివిధ కార్మిక సంఘాలతో కలిసి దాస్యం వినయ్ భాస్కర్ నేతృత్వంలో ధర్నా కార్యక్రమాన్ని శనివారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ. బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలపై నిప్పులు చెరిగారు. కార్మికులు ఎదుర్కొంటోన్న వివిధ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలన్న ఉద్దేశంతోనే ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వేలాది మంది చిరు వ్యాపారుల కుటుంబాలను మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు వేధించడాన్ని ఆపేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చిరు వ్యాపారుల రక్షణ కోసం నాడు చట్టం తెచ్చేలా భారత రాష్ట్ర సమితి ఎంపీలు ఒత్తిడి తెచ్చారని గుర్తు చేశారు. బీడీకార్మికుల పింఛను విధానంలో 2014 అనే కటాఫ్ ను ఎత్తివేయాలన్నారు. స్కీమ్ వర్కర్లకు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు 26వేల రూపాయల పింఛను అందించాలన్నారు. జూన్ 9న దేశ వ్యాప్తంగా జరుగుతోన్న సార్వత్రిక సమ్మెలో ప్రతీ ఒక్క కార్మిక సంఘం..ప్రతీ కార్మికుడూ పాల్గొని దాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. పోరాటాలతోనే మన హక్కులు సాధించుకోగలం.. ఉద్యమాలతోనే నిరంకుశ ప్రభుత్వాల మెడలు వంచగలం అని వినయ్ భాస్కర్ ఉద్వేగ పూరితంగా పిలుపు నిచ్చారు. రానున్న రోజుల్లో కార్మికుల సమస్యలపై రక రకాల ఉద్యమాలతో దూసుకుపోదామని ఆయన అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల పొట్ట కొట్టిందని అన్నారు. ఆటో కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు సంవత్సరానికి 12,000 రూపాయల నగదును భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమం లో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సంకు నర్సింగ్, సోదా కిరణ్, కార్యక్రమ కన్వీనర్ నాయిని రవి ఎంజాల మల్లేశం, ఈసంపల్లి సంజీవ,రవీందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,జయరాం, తేలు సారంగపాణి,రఘుపతి రెడ్డి, శివకుమార్, కాటపురపు రాజు, రాజారపు రాజు, బిక్షపతి, రఘు, కృష్ణ, రాజు, ఎండి ఇస్మాయిల్, గుంజ స్వామి, కొండయ్య రవి, మా తెలంగాణ ఆటో యూనియన్ నాయకులు ప్రతాపరుద్ర ఆటో యూనియన్ నాయకులు భవన నిర్మాణ రంగ 14 రంగాల నాయకులు చిరు వ్యాపారులు,పెద్ద ఎత్తున కార్మిక నాయకులు కార్మికులు హాజరయ్యారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరుగుతుంది



**చిన్న శంకరంపేట మే 31 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని జూన్ 2వ తేదీ రోజు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని తాత్కాలిక వాయిదా వేయడం జరుగుతుందని తహసిల్దార్ మన్నన్ తెలిపారు, ప్రజలు రైతులు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరుగుతుంది కాబట్టి ఎవరు కూడా తహసిల్దార్ కార్యాలయంకు రాకూడదని తిరిగి మళ్ళీ వచ్చే సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తాం, కాబట్టి తమ సమస్యలు ఏవి ఉన్న దరఖాస్తులు ఇవ్వాలని, ఈ సందర్భంగా రైతులకు ప్రజలకు తహసిల్దార్ మన్నన్ సూచించారు.

## స్వర్ణామృత ప్రాశన ఔషధ పంపిణీకి విశేష స్పందన




**జమ్మికుంట, మే 31( మన వార్త ప్రతినిధి):**

స్వర్ణామృత ప్రాశన ఔషధ పంపిణీకి విశేష స్పందన లభించింది. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి మంగళ శాసనాలతో సమాజసేవలో భాగంగా వికాస తరంగిణి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వర్ణామృత ప్రాశన కార్యక్రమం నిర్వహించి, మొదటి విడత ఔషధం 6 నెలల నుండి 16 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న 260 పిల్లలకు ఉచితంగా పంపిణీ చేశారు. ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున ఉదయం 7-00 గంటలకు నుండి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వర్ణామృత ప్రాశన ఔషదాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఔషధం ద్వారా పిల్లలకు రోగనిరోధక శక్తిని, జీర్ణక్రియను, మేధస్సును, జ్ఞాపక శక్తిని, మాటలు సరిగా రావడానికి తోడ్పడుతుందని చెప్పారు. కోపాన్ని తగ్గిస్తుంది, కావున జమ్మికుంట చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ఉన్న చిన్న పిల్లల తల్లితండ్రులకు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని జమ్మికుంట వికాస తరంగిణి శాఖ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి జిల్లా అధ్యక్షులు గౌతంరావు, ఆలయ చైర్మన్ ముక్క జితేందర్ గుప్తా,డింగరి హరికృష్ణమాచార్యులు, పుల్లూరి ప్రభాకరరావు, బచ్చు వీరలింగం, ముక్క శివకుమార్, రిటైర్డ్ సి. హెచ్.ఓ. రెడ్డి శంకర్ రెడ్డి, డాక్టర్ సురేష్ బాబు, అంతం రాజిరెడ్డి, పుల్లూరు శ్రీనివాస్, వెంకన్న, రవీందర్, ముస్కే వీరరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం అవగాహన ర్యాలీ



**జమ్మికుంట, మే 31( మన వార్త ప్రతినిధి):**

పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని హుజూరాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు పర్యవేక్షణలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల వైద్య సిబ్బంది శనివారం పొగాకు వ్యతిరేక దినోత్సవం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ సిబ్బంది ధూమపానం చేయడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలను సిగరెట్ వినియోగం వల్ల వచ్చే నష్టాలను పొగాకు ఒక జీవితమే కాకుండా కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుందని ప్రజలకు అవగాహన కల్పించారు. భారత ప్రభుత్వం పొగాకును కొన్ని బహిరంగ ప్రదేశాల్లో వినియోగించడం నిషేధికరించిందని, అందుకే ప్రతి సంవత్సరం పొగాకు, ధూమపానం చేయడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించేందుకు మే 31న పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. పొగాకు వినియోగం తో ఎదురయ్యే దుష్పరిణామాలు పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ గుట్కా,సిగరెట్ మానివేయాలని వాటివల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ అవగాహన ర్యాలీలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్స్ డాక్టర్ సంధ్యారాణి,డాక్టర్ చందన, డాక్టర్ మహొన్నత పటేల్, డాక్టర్ పరహానుద్దీన్,డాక్టర్ హిమబిందు,డాక్టర్ సంధ్య, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్ సూపర్వైజర్స్ రత్నకుమారి, అరుణ,కుసుమ కుమారి, సదానందం మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది నరేందర్ ,సరళ, వనజ, సావిత్రి ,సాజిదా పర్వీన్, రాధా, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## సర్దుబాటు పేరుతో విద్యావ్యవస్థను నీరు గారుస్తున్న ప్రభుత్వం



**-తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్...**

**జహీరాబాద్, మే 31 (మన వార్తా):** కొత్త ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా, అర కొరగా ఉన్న ఉపాధ్యాయుల సర్దుబాటుతో ప్రభుత్వ విద్యా వ్యవస్థను నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దత్తాత్రి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం జహీరాబాద్ డివిజన్ తపస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో దత్తాత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని, అభ్యసన సామర్థ్యాలను పెంచాలని, అందుకు ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని చెప్పిన విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయుల సర్దుబాటు పేరిట ప్రాథమిక పాఠశాలల లో ఉపాధ్యాయులు లేకుండా చేయడం దారుణమని అన్నారు. ప్రభుత్వం సత్వరమే ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులను పునః పరిశీలించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలంటే ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తపస్ జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు తుక్కప్ప, ఆయా మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీపాల్, కృష్ణ, సంజీవ్ కుమార్, అంజయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

## వర్షాకాల వ్యాధులకు ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేయండి అధికారులకు సూచించిన

**-డిఎంహెచ్ఓ డాక్టర్. ఏ అప్పయ్య...**




**హనుమకొండ మే31(మనవార్త ప్రతినిధి):** శనివారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య ఆధ్వర్యంలో వర్షాకాల వ్యాధుల నివారణ కోసం ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయడం కోసం ల్యాబ్ టెక్నీషియన్లు,హెల్త్ సూపర్వైజర్లు,మలేరియా నోడల్ పర్సన్స్,హెల్త్ అసిస్టెంట్స్ తో సమీక్ష సమావేశము హనుమకొండ జిల్లా సమీక్ష మందిరం నందు నిర్వహించడం అయినది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ దోమల పుట్టకుండా, కుట్టకుండా ఎలా చూసుకోవాలో మరి అదేవిధంగా దోమల ద్వారా వ్యాపించేటువంటి వ్యాధులు,ఈగల ద్వారా వచ్చే వ్యాధులు కలిగే వ్యాధులు పై ప్రజలకు అవగాహన చేయాలని తెలియజేశారు,గ్రామాలు,వార్డులో యందు లైన్ డిపార్ట్మెంట్స్ తో కలిసి సమన్వయం చేసుకొని మంగళవారం,శుక్రవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వీరితోపాటుగా అడిషనల్ జిల్లా వైద్య అధికారి డాక్టర్ టి మదన్మోహన్ రావు, కమలాపూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ డాక్టర్ నరేష్ జిల్లాలోని మలేరియా నోడల్ పర్సన్స్ ,హెల్త్ సూపర్వైజర్స్, ల్యాబ్ టెక్నీషియన్లు,హెల్త్ అసిస్టెంట్లు పాల్గొనడం జరిగినది.

## ఆర్డీవోలు, తహసీల్దార్లు, డీటీలు, ఆర్ఐలతో సమీక్ష సమావేశం



**వేములవాడ , మే 31 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

వచ్చేనెల జూన్ 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. వచ్చేనెల మూడో తేదీ నుంచి నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులపై జిల్లాలోని ఆర్డీవోలు, అన్ని మండలాల తహసీల్దార్లు, డీటీలు, ఆర్ఐలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సుల నిర్వహణ, అప్లికేషన్లు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాల్లో వచ్చే నెలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రతి మండలంలో నిర్వహించే సదస్సులపై రెండు రోజుల ముందుగా ఆయా గ్రామాలకు సమాచారం ఇవ్వాలని, అప్లికేషన్ తో పాటు ఇవ్వాల్సిన పత్రాలపై సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సదస్సులు నిర్వహించాలని తెలిపారు. సదస్సులు నిర్వహించే చోట హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, అప్లికేషన్ ఫారాలు ఇతర కావాల్సిన సామగ్రిని అందుబాటులో ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. అప్లికేషన్ పూర్తిగా పక్కా సమాచారంతో నింపాలని తెలిపారు. ఆ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల పరిరక్షించాలని స్పష్టం చేశారు. భూములకు సంబంధించి వచ్చే అప్లికేషన్ వివరాలు ఒక రిజిస్టర్ ఏర్పాటు చేసి దానిలో నమోదు చేయాలని పేర్కొన్నారు. అప్లికేషన్ లు ప్రతి అంశం చక్కగా రాయాలని అప్లికేషన్ స్వీకరించిన తర్వాత దరఖాస్తుదారులకు రిసీవ్డ్ కాఫీ అందజేయాలని, వారి కోసం ప్రత్యేకంగా సిబ్బంది నియమించి రాయించాలని సూచించారు. అందరూ సమన్వయంతో పనిచేసే సదస్సులను విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి మండలంలో రెండు టీములు ఏర్పాటు చేయాలని ఒక టీముకు తహసిల్దార్, మరొక టీంకు డిప్యూటీ తాసిల్దార్ నేతృత్వం వహించాలని సూచించారు. ఆయా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు సదస్సులకు వచ్చే ముందు తమ భూమికి సంబంధించిన పత్రాలను వెంట తీసుకెళ్లాలని కలెక్టర్ చూపించారు. కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో 100 రోజుల కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్..**



**జమ్మికుంట, మే 31( మన వార్త ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నుండి 100 రోజుల వరకు ఏర్పాటు చేసిన ప్రతి కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, సంఘ సభ్యులు విధిగా కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ పతాక ఆవిష్కరణ మొదలుకొని సెప్టెంబర్ 9వ తేదీ వరకు కార్యక్రమాలు ఉన్నాయన్నారు. ప్రతి కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితో పాటు మెప్మా సిబ్బంది, సంఘ సభ్యులు పలు కార్యక్రమాలలో హాజరు కావాలని తెలిపారు. వార్డులలో డ్రైన్, నాళాలు గుర్తించాలని, చెత్త సేకరణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. చెత్త సేకరణ కార్యక్రమలపై వార్డులలో ప్రజలకు మరొక్కసారి అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు మరింత చేరువ కావడానికి సోషల్ మీడియాలతో ప్రచారం చేయాలని,చెత్త సేకరణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావడానికి, పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పారిశుధ్య కార్మికులతో పాటు సంఘ సభ్యులు ర్యాలీలో ప్రతి సంఘం నుండి పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ నరేష్, వికాస్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణి, టిపిబిఓ దీపిక, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ శ్రీకాంత్, మెప్మా సి. ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, సిబ్బంది రాజేందర్, కుమార్, ఉస్మాన్ పాషా, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అనాథ బాలికకు నూతన వస్త్ర అలంకరణ మహొత్సవం



**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 31 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని మహిళా శిశు , వికలాంగుల సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. నరసింహరావు ఆధ్వర్యంలో శనివారం రోజు బాలసధనము నందు ఉన్న అనాథ బాలికకు నూతన వస్త్ర అలంకరణ శుభకార్యమును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి రెడ్డి , సిడబ్ల్యుసి చైర్మన్ బండారు జయశ్రీ , సభ్యులు , మల్లేశం , శివరాజు , ఇస్తారి , ఆశ ప్రోగ్రాం ఆఫీసర్ వీణ , కోఆర్డినేటర్ సత్యవతి సిడిపిఓలు శైలజ , వెంకటరమణ , స్వరాజ్యం , జ్యోత్స్న , బి ఆర్ బి కోఆర్డినేటర్ అనంత లక్ష్మీ , డిసిపిఓ కవిత , యశోద , బాలసధనం సుపరిండెంట్ సరిత , సఖి సిబ్బంది , జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది , జిల్లా విద్యా శాఖ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొని చిరంజీవి రేణుకను ఆశీర్వదించారు.

# జూన్ 2వ తేదీన ప్రజావాణి కార్యక్రమం రద్దు



**-నేడొక ప్రకటనలో వెల్లడించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 31 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తేది. 02.6.2025 సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఉన్న నేపథ్యంలో జూన్ 2 వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరగదని జిల్లా కలెక్టర్ హనుమంతరావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని , ఫిర్యాదులు ఇచ్చేందుకు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని తెలిపారు.

# స్వర్ణగిరి శ్రీనివాసుడికి ఘనంగా వసంతోత్సవ సేవ



**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 31 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శనివారం రోజు ఉదయం సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. నేటి ఉదయం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకు వచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్ప మాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్యక్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు , పసుపు , సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులను సమర్పించారు. అనంతరం మన్యు సూక్త హోమాన్ని నిర్వహించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాల మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం స్వామివారిని మాడ వీధులలో విహరిస్తూ భక్తుల గోవింద నామాలతో తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమివ్వగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారికి మంగళహారతులను సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో కొలువుదీరి ఉన్న జల నారాయణయుడికి ఆలయ అర్చకులు నక్షత్ర హారతిని సమర్పించారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# కేంద్ర మంత్రి కీ శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు



**జమ్మికుంట, మే 31( మన వార్త ప్రతినిధి):**

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ వివాహ దినోత్సవం సందర్భంగా శనివారం కరీంనగర్ లోని వారి ఇంటి వద్ద బీజేపీ నాయకులు కలిసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీజేపీ నాయకులు హుజూరాబాద్ నియోజకవర్గంలోని పలు సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకుపోవడంతో మంత్రి సానుకూలంగా స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారని బీజేపీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు . మంత్రి ని కలిసిన వారిలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి,బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి దండు కొమురయ్య, బిజెపి సీనియర్ నాయకులు జీడి మల్లేష్, బిజెపి నాయకులు మొడెం రాజు,బూరుగుపల్లి రామ్, పొడేటి అనిల్ తదితరులు ఉన్నారు.

# పేద ప్రజల ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు



**శంకరపట్నం:మే31(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

పేద ప్రజల ఆత్మ గౌరవ ప్రతీక సొంత ఇల్లు అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్ అన్నారు. శంకరపట్నం మండలంలోని గద్దపాక,కన్నాపూర్, చింతగుట్ట,అంబాలపూర్,కరీంపేట, చింతపల్లి గ్రామాలలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా బస్వయ్య గౌడ్ మాట్లాడుతూ.. నిర్ణీత సమయంలో ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇండ్లు నిర్మించుకొని సహాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా న్యాయస్థానం ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం




**-కోర్టు ఆవరణలో అవగాహన సదస్సు...**

**-పొగాకు నిర్మూలన అవగాహన ప్రచార గోడ పత్రికను ఆవిష్కరించిన న్యాయమూర్తులు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 31 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యములో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సును కోర్టు ఆవరణలో శనివారం రోజు నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి , ఇంచార్జి అధ్యక్షులు , జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ముక్తిదా మాట్లాడుతూ అందరూ ముఖ్యంగా యువత పొగత్రాగుటకు బానిసలు కాకూడదని , వారి శక్తి , విజ్ఞానం దేశ సంపదని , సరదాగా అలవాటు చేసుకుంటే అది ఒక వ్యసనం లాగా మారి ప్రాణాన్ని , జీవితాన్ని ఛిద్రం చేస్తుందని తెలిపి బహిర్గత ధూమపానం నిషేధింపబడిందని , దీనిని అతిక్రమిస్తే రాజ్యాంగం ప్రకారం స్వేచ్ఛా హక్కును కాలరాయటమే అని , పొగాకును అందరు విడనాడాలని దీనిని మాన్పించటంలో అందరు కృషి చేయాలని తెలిపారు. అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ , ఇంచార్జి కార్యదర్శి ఎన్. శ్యామసుందర్ మాట్లాడుతూ పొగ త్రాగటం ఒక మానసిక రుగ్మతని , దీనిని మానివేయాలంటే తమకు తామే కౌన్సిలింగ్ చేసుకొని పొగ త్రాగే అలవాటు స్వయంగా మాను కోవాలని , పొగ త్రాగుట వలన అనారోగ్యం పాలై తద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని జీవితమే నష్ట పోవాల్సి వస్తుందని తెలిపారు. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ జి. స్వాతి మాట్లాడుతూ పొగాకుకు బానిసలు కాకూడదని ముఖ్యంగా కాలేజీ విద్యార్థులకు , గ్రామీణ , పట్టణ వాసులలోని యువతకు కౌన్సిలింగ్ నిర్వహించి పొగాకు మాన్పించటంలో కృషి చేయాలని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా మానసిక ఆరోగ్య కార్యాక్రమ అధికారి డా. ప్రీతి స్వరూప్ మాట్లాడుతూ పొగ త్రాగటం , హుక్కా , పొగాకు నమలడం వంటి వాటికి బానిసలైతే ఎలాంటి అనారోగ్య సమస్యలు , క్యాన్సర్ బాధితులుగా మారే విషయాలపై అవగాహన కల్పించి , జిల్లా ఆరోగ్య , వైద్య శాఖ ద్వారా జిల్లాలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వి.వి.గౌడ్ , జనరల్ సెక్రటరీ బొల్లేపల్లి కుమార్ , డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. శంకర్ లు పొగ త్రాగుట విడనాడాలని , సంబంధిత చట్టాలను ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. కార్యా క్రమంలో న్యాయమూర్తులు పొగాకు నిర్మూలనకై అవగాహన ప్రచార గోడ పత్రికను ఆవిష్కరించి , కార్యాక్రమంలో పాల్గొన్న పారా లీగల్ వాలంటీర్లకు తగిన ప్రచారం కోసం అందచేశారు. ఈ కార్యాక్రమంలో భువనగిరి కోర్ట్ సిబ్బంది , పోలీస్ కానిస్టేబుల్స్ , కక్షిదారులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం




**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 31 / మన వార్త జిల్లా ప్రతినిధి**

పొగాకు వాడడం వలన ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు వాటిల్లే ప్రమాదం ఉందని యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి డా.యం. మనోహర్ పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ సంవత్సరం ఇచ్చిన నినాదం మెరిసే ఉత్పత్తులు చీకటి ఉద్దేశాలన్నిరు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని తేది 31.05.2025 శనివారం రోజు భువనగిరి పట్టణ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నుండి జగదేవ్ పూర్ చౌరస్తా వరకు జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి డా.యం. మనోహర్ జండా ఊపి ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం ర్యాలి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ యం. మనోహర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 31వ తేదీన ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించ బడుతుంది. ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశం ప్రజలకు పొగాకు సేవించడం వల్ల కలిగే ఆరోగ్య నష్టాలపై అవగాహన కల్పించడం. పొగాకు ఉత్పత్తులు ఐన సిగరెట్లు , చుట్టలు , బీడీలు , గుట్కా , ఖైనీ , జర్దా మొదలైన వాటన్నింటిలోనూ నికోటిన్ అనే వ్యసనపరచే రసాయన పదార్థం ఉంటుంది..ఇది శరీరాన్ని అధికంగా ఆకర్షించి శారీరక , మానసిక నాశనానికి దారితీస్తుంది. ధూమపానం నేరుగా ఊపిరితిత్తులకు హాని చేస్తుంది. ఇది గుండె సంబంధిత వ్యాధులు , శ్వాసకోశ సమస్యలుశ, సంతాన లేమి , నోరు , గొంతు , ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటి అనేక ప్రమాదకర వ్యాధులకు ప్రధాన కారణంగా ఉంది. పొగాకు ఉపయోగాన్ని నిలిపివేయడం ద్వారా లక్షలాది ప్రాణాలను కాపాడుకోవచ్చు..ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్వో) గణాంకాల ప్రకారం , ప్రతి సంవత్సరం పొగాకు వినియోగం వల్ల ప్రపంచ వ్యాప్తంగా సుమారు 80 లక్షల మంది మృతి చెందుతున్నారు. వీరిలో 13 లక్షల మంది నేరుగా ధూమపానం చేయక పోయినా , పరోక్షంగా పొగ శ్వాసించటం వల్ల బాధ పడుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 130 కోట్ల మంది పొగాకు వినియోగిస్తుండగా , వీరిలో 80 శాతం మంది అల్ప , మధ్య ఆదాయ దేశాల్లో నివసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.యం.యచ్.ఒ డా.యల్. యశోద , ప్రోగ్రాం అధికారులు డా. రామకృష్ణ , డా. వీణ , సైకియాట్రిస్ట్ డా.ప్రీతి స్వరూప్ , డా. నిరోష వైద్యాధికారి , డెమో అంజయ్య , సిహెచ్ఓ జ్ఞానేశ్వర్ , పి. వసంత కుమారి , డిపిహెచ్ఎన్ఓ డి. సత్యవతి , డిపిసిలు జి.ఇస్తారి , మరియమ్మ , ఆరోగ్య కార్యకర్తలు , ఆశా కార్యకర్తలు మరియు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ యం. మనోహర్ తెలిపారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల సాధనతో పాటు విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తా




**-ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి..**

**హనుమకొండ వేం31(మనవార్త ప్రతినిధి):** ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా చివరి రోజు స్కిల్ స్టార్క్ హనుమకొండలో జరుగుతున్నటువంటి కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఈ శిక్షణ ఉపయోగించుకుని ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని తద్వారా ప్రభుత్వ బడుల పరిరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. ఎమ్మెల్సీ గా గెలిపించిన మీ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ మీ సమస్యల సాధన కోసం నిరంతరం పాటుపడతానని గత 20 సంవత్సరాలుగా విద్యా శాఖలో పర్యవేక్షణ పోస్టులు లేక ఇబ్బందులు పడుతున్న క్రమంలో క్రమంలో కూడా మీరందరు భావి భారత పౌరులను తీర్చిదిద్దే బాధ్యతను ఉపాధ్యాయులు తమ భుజస్కందాలపై వేసుకొని ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుంటూ ముందుకు వెళ్లారని ఇప్పటికి కూడా మండల విద్యాశాఖ అధికారుల పోస్టులు గాని డిప్యూటీ ఈ వో పోస్టులు గాని, జిల్లా విద్యాశాఖ అధికారుల పోస్టులు కానీ లేక ఇబ్బందులు పడుతున్నటువంటి క్రమాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పూర్తి చేయిస్తానని నేను రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్న క్రమంలో పదోన్నతులు బదిలీల ప్రక్రియ పూర్తి చేయించి ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చేయడం జరిగిందని అదేవిధంగా నా మీద నమ్మకంతో నన్ను ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించిన మీ అందరికీ ఈ ఆరు సంవత్సరాలు మీ సమస్యలు ఇంతకుముందు పి ఆర్ సి పిట్మెంట్ 30% నా పేరు మీదుగా ఇప్పించినటువంటి సందర్భాన్ని గుర్తుచేస్తూనే మరింత మెరుగైన పిఆర్సి ఇప్పించడానికిపూర్తి బాధ్యత తీసుకుంటానని,ఈ సైన్ సెంటర్ ను తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో విద్యార్థులకు అందుబాటులోకి తేవడానికి ఉపాధ్యాయులు కూడా చేయాలని నిధులు మంజూరు చేయించే బాధ్యతను తీసుకుంటానని తెలియజేస్తూనే నన్ను నమ్మకంతో ఎమ్మెల్సీగా గెలిపించినటువంటి మీకు రాబోయే ఆరు సంవత్సరాల కాలంలో పూర్తిగా మీకు అందుబాటులో ఉంటూ మీ ప్రతి సమస్య మీద పోరాటం చేస్తానని ఏ రాజకీయ పార్టీలో చేరానని మరోసారి ఉద్ఘటించారు. ఉపాధ్యాయులు శిక్షణ ఉపయోగించుకుని విద్యార్థుల నమోదును పెంచడానికి నాణ్యమైన విద్యను అందించడానికి గుణాత్మక విద్య కోసం ప్రతినిత్యం కృషి చేయాలని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ సుశిక్షితులైనటువంటి వారు, అనుభవం కలిగినటువంటి ఉన్నత చదువులు చదివినటువంటి వారు కాబట్టి గ్రామాల్లో ఉన్నటువంటి విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ అంశాలను తెలియజేస్తూ ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కృషిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ తో పాటుగా హనుమకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మండల తిరుపతి రెడ్డి పలీత శ్రీహరి,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ గఫార్ మండల బాధ్యులు చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి దేవి రెడ్డి మాలకొండా రెడ్డి, నక్కిరెడ్డి మహేందర్ రెడ్డి, చల్లా రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయిపండుగకురాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 25 వేల రూపాయల ఆర్థిక సాయం



**కడ్తాల్. మే 31. మన వార్త ప్రతినిధి**

**-బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 10,000, మాజీ సర్పంచ్ తులసిరామ్ 5000, ఉపసర్పంచ్ పాండు 5000..**

ఈరోజు కడ్తాల మండలం ముద్విన్ గ్రామపంచాయతీ పరిధిలోని కోర్షకొండ తండాలో బొడ్రాయి పండగకు బీఆర్ఎస్ శ్రేణులు 45,000/ వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ 25,000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించగా, కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 10000 రూపాయల ఆర్థిక సాయం అందించారు, కాగా మైసిగండి మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ 5000 రూపాయలు అందించగా, ఉపసర్పంచ్ పాండు 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదయ్య డైరెక్టర్ వెంకటయ్య లయక్ ఆలీ జంగయ్య మాజీ వార్డు సభ్యులు సౌజన్య రాజు నాయక్ మహేష్ యాదవ్ రాజు నాయక్ శ్రీను చందర్ దేవ్ గోపాల్ దేవేందర్ సంతోష్ దేవజా పాండు రెడ్డి శ్రీకాంత్ బాసు కాలే భాస్కర్ మహేందర్ సూర్య ప్రకాష్ మహేందర్ తండ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ..



**జమ్మికుంట, మే 31( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపల్ పరిధి ఆబాది జమ్మికుంటలో ఇటీవల గుండెపోటుతో మరణించిన మున్సిపల్ ఉద్యోగి పులాల కుమార్ కుటుంబ సభ్యులను జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుమార్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కుమార్ చనిపోవటం చాలా బాధాకరం అని తెలిపారు. వీరితో పాటు మాజీ కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్, బీ ఆర్ ఎస్ నాయకులు బోగం వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## 'బక్రీద్' పండుగ ఉన్నందున బడి బాట షెడ్యూల్ ను పొడిగించి మార్చాలి



**-టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎం.ఏ.ఖాద్రీ విజ్ఞప్తి..**

**శంకరపట్నం:మే31(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
ప్రభుత్వం బడిబాట కార్యక్రమం జూన్ 6వ తేదీ నుంచి 19 వ వరకు నిర్వహించబోయే షెడ్యూల్ ను జూన్ 9 నుంచి జూన్ 21 వరకు పొడిగించి మార్చాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎం.ఏ.ఖాద్రీ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ.. జూన్ 7 వ తేదీన ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకునే 'బక్రీద్' 8వ తేదీన ఆదివారం ఉన్నందున ఇది వరకే ప్రభుత్వం ప్రకటించిన బడిబాట షెడ్యూల్ ను ప్రజల సంస్కృతి,సాంప్రదాయం, మనోభావాలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని పునరాలోచించాలని అన్నారు. ఇది వరకే సెలవుల్లో ప్రతి శుక్రవారం ప్రభుత్వ ఆదేశానుసారం విజయవంతంగా బడిబాట నిర్వహిస్తున్నామని పండుగను దృష్టిలో ఉంచుకుని పొడిగించినా ఉపాధ్యాయలోకం తప్పకుండా నిర్వహించుతామని మానవీయ కోణంలో ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు.

## సానిక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**చిన్న శంకరం పేట మే 31 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండలం కామారం గ్రామంలో సానిక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు, వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు సుమారు 200 మంది వరకు వైద్య పరీక్షలు నిర్వహించారు కంటి ఆపరేషన్ ఉన్నవారికి జూన్ 2వ తేదీ రోజు మల్లారెడ్డి ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి, కంటి ఆపరేషన్ అవసరమున్నవారికి ఆసుపత్రికి సంబంధించిన బస్సులో తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని సానిక్ష ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శివ, ప్రాజెక్టు కోఆర్డినేటర్ రవికుమార్ తెలిపారు, ప్రతి గ్రామంలో కూడా ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస్, సానిక్ష ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ శివ, మల్లారెడ్డి ఆసుపత్రి క్యాంప్ మేనేజర్ రవికుమార్, సెక్రెటరీ భాను, శ్రీశైలం, యూత్ సభ్యులు నాగరాజు, దినకర్, సంతోష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## కన్నూరి బుచ్చమ్మ చూపు సజీవం



**జమ్మికుంట, మే 31(మనవార్త)**
కన్నూరి బుచ్చమ్మ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతు 27.5.2025 రోజున మృతి చెందారు. ఇంతటి బాధాకర సమయంలో సైతం చూపులేని కుటుంబాల్లో వెలుగు నింపాలనే ఆలోచనతో వారి కుటుంబ సభ్యులు ముందుకు రావడం గొప్ప విషయం. కన్నూరి బుచ్చమ్మ కుటుంబ సభ్యులు నేత్రదానంపై అవగాహనతో ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపడం జరిగింది.ఇద్దరు అంధులకు నేత్రాలను ఇచ్చి చూపును ప్రసాదించింది భర్త కన్నూరి మదనయ్య, కుమారులు మొగిలి, కోటేశ్వర్, సదానందం, కుమార్తె స్వరూపు మరియు బంధు మిత్రులను స్థానిక ప్రజలు, ఐ ఇన్స్టిట్యూట్ వారు అభినందించారు. ఈ సందర్భంగా ఐ ఇన్స్టిట్యూట్ వారు మాట్లాడుతూ ఇంతటి దుఃఖ సమయంలో సైతం కన్నూరి బుచ్చమ్మ కుటుంబ సభ్యులు మంచి ఉద్దేశంతో పలువురి కుటుంబాల్లో వెలుగు నింపాలనే ఆలోచనతో ముందుకు రావడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. కన్నురి బుచ్చమ్మ కుటుంబ సభ్యులను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు రావడం వల్ల అందుల జీవితాల్లో వెలుగు చిగురిస్తుందని అన్నారు.కన్నూరి బుచ్చమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వాకింగ్ ట్రాక్ పనులను ప్రారంభించిన ప్రణవ్



**జమ్మికుంట/ హుజూరాబాద్, మే 31( మన వార్త ప్రతినిధి):**
హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని పదవి ఉన్నా లేకపోయినా రాజకీయాల కంటే హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికే విలువ ఇస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం హుజురాబాద్ పట్టణంలోని హై స్కూల్ మైదానంలో వాకింగ్ చేసే వాకర్స్ కి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు పది లక్షల విలువ చేసే వాకింగ్ ట్రాక్ ,గేట్ పనులను ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏళ్ళుగా ఎదురుచూస్తున్న పనులకు మోక్షం లభిస్తుందని,కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మరోసారి రుజువు అయిందని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి,జిల్లాకు సంబంధించిన మంత్రుల సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని,10నెలల క్రితం ఇక్కడికి వచ్చినప్పుడు ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు ప్రారంభించామని,రాజకీయాలకు అతీతంగా హుజురాబాద్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.దళిత బంధు విషయంలో మొసలి కన్నీరు కారుస్తున్న కౌశిక్ రెడ్డి దళిత ద్రోహి అని ప్రణవ్ అన్నారు.గతంలో చెప్పినట్టుగా చంపినోడే సంతాపం తెలిపినట్టు దళిత బంధు నిధులను అడ్డుకున్నది కౌశిక్ రెడ్డే అని,ఓట్ల కోసం తప్ప దళితుల అభ్యున్నతికి ఏ రోజు పాటు పడలేదని అన్నారు.కౌశిక్ రెడ్డి విషయంలో ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారని తను సోషల్ మీడియాలో రీల్స్ చేసుకునే ఎమ్మెల్యే తప్ప ప్రజలు కష్టాలు తీర్చే ఎమ్మెల్యే కాదని అన్నారు.దళితుల పట్ల నిజమైన ప్రేమ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని అన్నారు.దళిత బంధు పథకం విషయంలో లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన్ అవసరం లేదని నిధుల ప్రక్రియ ప్రారంభం ఆయిందని,ఎలాంటి కమీషన్ లకు తావు లేకుండా పకడ్బందీగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం అందజేస్తామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు లాంటి ప్రభుత్వ పథకాలే మాకు రక్షగా ఉంటాయని ప్రణవ్ అన్నారు.చిల్లర ఆరోపణలు చేసే ముందు నియోజక వర్గంలో ఒక్క ఇల్లు అయినా పేదలకు ఇచ్చారా అని ప్రశ్నించారు.ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ప్రభుత్వం ప్రవేశ పెట్టే పథకాలు ప్రజలకు అందేలాగ నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వాకింగ్ అసోసియేషన్ అధ్యక్షులు,మాజీ అధ్యక్షులు,వాకర్స్,వ్యవసాయ మార్కెట్ చైర్మెన్,హనుమాన్ దేవాలయ చైర్మెన్,కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాలు,పార్టీ సీనియర్ నాయకులు,ఎస్సీ,ఎస్టీ,బీసీ సెల్ అధ్యక్షులు,మైనారిటీ,సేవాదళ్ సెల్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవానికి శాసనమండలి చైర్మన్ గుప్తా సుఖేందర్ రెడ్డి రాక



**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో వెల్లడి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 31 / మన వార్త జిల్లా ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వ హించే వేడుకలకు ముఖ్య అతిథిగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరు కానున్నరని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఒక ప్రకటన లో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారనీ తెలిపారు. 2వ తేదీ ఉదయం కలెక్టరేట్ లో జాతీయ పతాకాన్ని గుత్తా సుఖేందర్ రెడ్డి ఆవిష్కరించి , పోలీస్ గౌరవ వందనం స్వీక రించనున్నారు. అనంతరం జిల్లా ప్రగతి నివేదికపై ప్రసంగించనున్నారు.

## సంపన్నుల చేతుల్లో అసైన్డ్ భూములు ఉంటే స్వాధీనమే



**మే 31 మన వార్త ప్రతినిధి**

**-పేదల అసైన్డ్ భూములను వారసులకు బదిలీ చేసే వెసులుబాటు కల్పిస్తున్నాం..**

**-3 నుంచి 18 వరకు రెవెన్యూ సదస్సులు..**

పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములు బడాబాబుల చేతుల్లో ఉంటే, వాటిని స్వాధీనం చేసుకుంటామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. అసైన్డ్ భూముల హక్కులను తండ్రి నుంచి వారసులకు బదిలీ చేసే అవకాశం గతంలో లేదని.. భూభారతి చట్టం కింద ఆ అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ఇవే భూములను పేదలు కొనుగోలు చేసి ఉంటే వారికీహక్కులుకల్పిస్తామన్నారు.ధనవంతుల చేతుల్లో ఉంటే మాత్రం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని స్పష్టం చేశారు. సచివాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. తొలి విడత రెవెన్యూ సదస్సులు నిర్వహించిన నాలుగు మండలాల్లో 13వేల దరఖాస్తులువచ్చాయనిచెప్పారు.చట్టబద్ధంగాపరిష్కరించగల అంశాలను పరిష్కరించామని, తిరస్కరించిన దరఖాస్తులకు ఎందుకు తిరస్కరించామనే వివరణ కూడా ఇచ్చామని తెలిపారు. సాదాబైనామా కింద ఆన్‌లైన్‌లో 9.26లక్షల దరఖాస్తులు ఉన్నాయన్నారు. సుప్రీంకోర్టులో స్టే ఉందని, దాన్ని ఎత్తివేయించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.కాళేశ్వరం విషయంలో రోజూ మీడియా ముందు అబద్ధాలు చెప్పి, ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలపై పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఓడించిన తర్వాత కూడా వారి బుద్ధి మారలేదన్నారు. తాము కక్ష సాధింపులకు పాల్పడాలనుకుంటే తొలి ముద్దాయిగా కేసీఆర్‌నే పిలిచేలా కమిషన్‌పై ఒత్తిడి చేసేవాళ్లమని చెప్పారు. ఎల్అండ్‌టీ సంస్థ కూడా ఒక ముద్దాయే అని, ఆ సంస్థ ఇచ్చిన నివేదికను అడ్డు పెట్టుకుని ఓ పత్రికలో క్లీన్‌చిట్ ఇచ్చినట్లు రాసుకున్నారని చెప్పారు. కమిషన్ ముందు కేసీఆర్ పీపీటీ ఇస్తున్నారని ప్రస్తావించగా.. ఆయనలో ఉన్న శిల్పి గురించి ప్రజెంటేషన్ ఇస్తారా? అని ఎద్దేవా చేశారు. కవితకు మంత్రి పదవి ఇస్తున్నారా? ఏ చాంబర్ కేటాయిస్తారు? వంటి విషయాలు మాట్లాడే స్థాయి తనకు లేదని చెప్పారు. కవిత వివాదం టీ కప్పులో తుఫాన్ లాంటిందని పేర్కొన్నారు. ఎవరి మీద పోరాటం చేస్తోందనేది కవిత చెబుతుందని తానూ ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. పూర్తికాలం రేవంత్‌రెడ్డే సీఎంగా కొనసాగుతారని, ఆయన పదవికి ఎలాంటి ఢోకా లేదని చెప్పారు. రాహుల్ గాంధీతో అర్ధరాత్రి కూడా మాట్లాడేంత చనువు రేవంత్‌కుఉందన్నారు. ఈడీ తన ఇంట్లో సోదాలు చేయలేదని.. దీనిపై వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. తన కుమార్తె ఉన్న ఇంటిపైనే ఈడీ సోదాలు చేసిందని చెప్పారు. క్యాబినెట్ విస్తరణపై విలేకరులు ప్రస్తావించగాత్వరలోనే జరుగుతుందన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పి మహేష్ బి.గితే పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం



**రాజన్న సిరిసిల్ల జిల్లా మే 31 (మన వార్త ప్రతినిధి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికరులతో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్ శనివారం రోజున సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ మరియు ప్రస్తుత కేసుల పురోగతి పై విశ్లేషణ చేయడంతో పాటుగా,జిల్లాలో నమోదైన నేరాల వివరాలు,నేరాల నివారణకు,అసాంఘికా కార్యకలాపాల కట్టడికి ముందస్తుగా తీసుకోవలసిన చర్యలు మొదలగు అంశాలపై దిశ నిర్దేశం చేసిన ఎస్పీ.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ నేర విచారణ,నేర నిరూపణ సమర్థవంతంగా చేయడం ద్వారానే నిందితులకు శిక్షలు పడే అవకాశం ఉంటుందని సూచించారు,పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ త్వరగతిన పరిష్కరించాలని ఆదేశించారు.సుదీర్ఘంగా పెండింగ్లో ఉన్న కేసులపై సబ్ డివిజన్ అధికారులు,సర్కిల్ ఇన్స్పెక్టర్ లు తరచు రివ్యూ చేస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి అధికారులంతా కృషి చేయాలన్నారు.దొంగతనాలు జరగకుండా గ్రామాల్లో,పట్టణాల్లో రద్దీగాల ప్రాంతాల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని,దొంగతనం కేసులలో నింధితులను పట్టుకోవడంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ దర్యాప్తు చేపట్టాలన్నారు.జిల్లాలో తరుచుగా నేరాలకు పాల్పడే నేరస్థులపై రౌడీ షీట్స్ ఓపెన్ చేయాలని,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే గుర్తించి వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని,జిల్లాలో ఉన్న రౌడి షీటర్స్ పై నిఘా కఠినతరం చేసి తరచు తనిఖీ చేస్తూ వారి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.నిషేధిత గంజాయి,అక్రమ ఇసుక రవాణా పీడీఎస్ బియ్యం అక్రమరవాణా,జూదం లాంటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా గంజాయి రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిని గుర్తించి కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు.కమ్యూనిటీ పోలీసింగ్ లో బాగంగా ప్రజలకు సైబర్ నేరాలు,గంజాయి వలన కలుగు అనర్ధాలపై,చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు.ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,అదనపు ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు,ఆర్.ఐ లు,ఎస్.ఐ లు,ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సుదీర్ఘకాలం పోలీస్ శాఖలో మీరు అందించిన సేవలు

# భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తిదాయకం



**–పదవి విరమణ పొందిన ఎస్సై మారుతి,హెడ్ కానిస్టేబుల్ రాజమౌళి..**

**రాజన్న సిరిసిల్ల జిల్లా మే 31 (మన వార్త ప్రతినిధి):**

పదవి విరమణ పొందిన ఎస్సై మారుతి,హెడ్ కానిస్టేబుల్ రాజమౌళి కి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు. 42 సంవత్సరాల విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని శనివారం రోజున పదవీ విరమణ పొందుతున్న వేములవాడ రూరల్ ఎస్.ఐ మారుతి మరియు కొనరావుపేట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తు హెడ్ కానిస్టేబుల్ రాజమౌళి ని శాలువా పుల మాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖలో మీరు అందించిన సేవలు భవిష్యత్ తారాల వారికి స్ఫూర్తిదాయకమని,ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు.పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు.పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు.తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు.ఎటువంటి అవసరం ఉన్న పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,అదనపు ఎస్పీ చంద్రయ్య డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో అహల్యాబాయ్ హోల్కర్

# త్రిశత జయంతి వారోత్సవాలు




**జమ్మికుంట, మే 30(మనవార్త)**

జమ్మికుంట బిజెపి పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు గర్రెపల్లి నిరూపారాణి ఆధ్వర్యంలో పుణ్య శ్లోక లోకమాత అహల్యాబాయ్ హోల్కర్ త్రిషత జయంతి వారోత్సవాల సందర్భంగా జమ్మికుంట శివాలయంలో మహా హారతి కార్యక్రమం చేయడం జరిగింది. అదేవిదంగా చేనేత సహకార సంఘాన్ని సందర్శించడం జరిగింది. అక్కడి చేనేత కార్మికుల పనితీరును పరిశీలించి వారికి మద్దతు తెలిపి జమ్మికుంట చేనేత సహకార సంఘం స్టోర్ లో అమ్ముతున్న చేనేత బట్టలను కొని వారికి సంఘీభావం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షులు, నాయకులు, మహిళ భక్తులు మరియు బీజేపీ మహిళా మోర్చా కార్యకర్తలు,బిజెపి కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఖలేజా రీ-రిలీజ్‌లలో అత్యధిక కలెక్షన్స్

# సూపర్ స్టార్ మహేష్ బాబు ఫ్యాన్స్ సంబరాలు




**మన వార్త**సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన ఖలేజా సినిమా రీ రిలీజ్ డే 1 బాక్స్ ఆఫీస్ కలెక్షన్స్ సంచలనం సృష్టించాయి. ఈ సినిమా ముందస్తు టికెట్ల అమ్మకాల నుండి వచ్చి అన్ని అంచనాలను మించిపోయింది. ఖలేజా 4కే రీ-రిలీజ్‌లలో అత్యధిక కలెక్షన్స్ సాధించిన ఓపెనర్‌గా నిలిచింది.ఖలేజా చిత్రం ప్రారంభ రోజున దాదాపు 6.5 కోట్ల గ్రాస్‌ను వసూలు చేసింది. ఇది మహేష్ బాబుకు అతిపెద్ద రీరిలీజ్ ఓపెనర్. మహేష్ సొంత చిత్రం మురారిని అధిగమించడం ద్వారా అత్యధిక వసూళ్లు సాధించిన రీ-రిలీజ్ చిత్రంగా అవతరించింది. మహేష్ ఖలేజా 4కే రీ-రిలీజ్‌లలో అతిపెద్ద ఓపెనర్‌గా నిలిచింది. బిజినెస్‌మ్యాన్, మురారి, గబ్బర్ సింగ్ తర్వాత ?5 కోట్ల కంటే ఎక్కువ రీ-రిలీజ్‌లతో ప్రారంభమైన 4వ చిత్రం కూడా ఇది. ఇండియా మొత్తంలో 1,531 షోలు (గురువారం రాత్రిం శుక్రవారం) పడగా రూ.6.50 కోట్లు వసూలైంది. అదే సమయంలో నార్త్ అమెరికాలో 72 వేల డాలర్లు ఖలేజా వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాల ద్వారా తెలుస్తోంది.పవన్ కళ్యాణ్ గబ్బర్ సింగ్ సినిమా రీ-రిలీజ్ అయిన సినిమాల్లో డే 1 రికార్డును కొనసాగిస్తోంది. ?5 కోట్లం ఓపెనింగ్ డే నిలవగా, సూపర్ స్టార్ మహేష్ బాబు రీ-రిలీజ్‌లలో ఇతర స్టార్ల కంటే ముందున్నానని నిరూపించాడు.

## మధ్యతరగతి ప్రజలకు శుభవార్త

# తగ్గనున్న వంటనూనెల ధరలు




**మన వార్త** చాలాకాలం నుంచి మధ్యతరగతి ప్రజలు పెరిగిన వంటగది ఖర్చులతో ఇబ్బంది పడుతున్న సంగతి తెలిసిందే. ఇందులో ఎక్కువగా వారిని ఇబ్బంది పెడుతోంది భారీగా పెరిగిన వంటనూనెల ధరలే.వాస్తవానికి రష్యా-ఉక్రెయిన్ యుద్ధం స్టార్ట్ అయినప్పటి నుంచి సన్ ఫ్లవర్ ఆయిల్, పామ్ ఆయిల్ ధరలు విపరీతంగా పెరిన సంగతి తెలిసిందే.అయితే తాజాగా భారత ప్రభుత్వం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న ముడి వంటనూనెలపై సుంకాలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో మే 30నుంచి తగ్గించిన సుంకాలు అమలులోకి వస్తాయని పేర్కొంది. దేశీయ డిమాండ్ కారణంగా దిగుమతి చేసుకుంటున్న సోయా ఆయిల్, పామ్ ఆయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్ అవసరాలను తీర్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడైంది. వీటిపై దిగుమతి సుంకాన్ని కేంద్రం గతంలో ఉన్న 20 శాతం నుంచి ప్రస్తుతం 10 శాతానికి తగ్గించినట్లు ప్రకటించింది.ప్రస్తుతం భారత ప్రభుత్వం తీసుకున్న ముడి వంటనూనెల పన్ను తగ్గింపుతో ప్రజలకు తగ్గింపు ప్రయోజనాలు అందటం ద్వారా భారం తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే వంటనూనెల దిగుమతుల సుంకంపై అదనంగా అగ్రి ఇన్ ఫ్రా సెజ్, సోషల్ వెల్ఫేర్ సర్ ఛార్జీలతో కలిపి గతంలో దిగుమతులపై ఉన్న సుంకం 27.5 శాతం నుంచి ప్రస్తుత తగ్గింపు తర్వాత 16.5 శాతానికి చేరుకుంది.ఇదే క్రమంలో శుద్ధి చేయబడిన వంటనూనెల దిగుమతులపై సుంకం మాత్రం 32.5 శాతం వద్ద ఎలాంటి మార్పులు లేకుండా కొనసాగిస్తున్నట్లు కేంద్రం స్పష్టం చేసింది. అయితే సెజ్ కలిగిన తర్వాత ఇది 35.75 శాతంగా ఉంది. దేశీయంగా ఉన్న ఆయిల్ విక్రయ కంపెనీల వ్యాపారాన్ని కాపాడే ఉద్దేశంతోనే ప్రభుత్వం రిఫైన్ చేయబడిన వంటనూనెల దిగుమతులపై భారీ సుంకాన్ని అమలులో ఉంచింది.ప్రస్తుతం భారత్ తన వంటనూనె అవసరాల కోసం పామ్ ఆయిల్ ని మలేషియా, ఇండోనేషియా నుంచి దిగుమతి చేసుకుంటుండగా.. సోయా ఆయిల్ ను బ్రెజిల్, అర్జెంటీనాల నుంచి దిగుతి చేసుకుంటోంది. అలాగే సన్ ఫ్లవర్ ఆయిల్ ఉక్రెయిన్, రష్యా, అర్జెంటీనా, హంగేరీ నుంచి దిగుంతి చేసుకుంటున్న సంగతి తెలిసిందే.